


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
25-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 256

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

# తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

- తిరుమలలో బాట గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లు...
- శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం
- బాట గంగమ్మ ఆలయం వరకు చేరిన క్యూలైన్లు
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు
- నిన్న శనివారం 97 వేల మందికి పైగా స్వామివారి దర్శనం

# ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

## ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

జగన్‌తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి

ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు

పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు



2లో

# జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం

రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల

పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

2లో



# కొత్తగా ముగ్గురికి!

తెలంగాణ మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశం

## ఢిల్లీ బాటపడుతున్న సీనియర్లు

## పెద్దల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు



తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ తప్పకుండా జరుగుతుందన్న ప్రచారం నడుస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావడంతో కాంగ్రెస్ హై కమాండ్ తెలంగాణలో మంత్రివర్గ ప్రక్షాళన, పార్టీ పదవులపై కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. దీంతో ఆశావహులు ఢిల్లీ బాట పడుతున్నారు. మంత్రి పదవుల కోసం లాబీయింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న ఇద్దరు పదవులు కోల్పోవడం ఖాయమని తెలుస్తోంది.

**తెలంగాణ బ్యూరో:** ముగ్గురికి కొత్తగా ఛాన్స్ దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే ఆ ముగ్గురు అదృష్టవంతులు ఎవరు అనే దానిపై జోరుగా చర్చ నడుస్తోంది.

**ఆ ఇద్దరు నేతలు పోటాపోటీగా..**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు దాటుతోంది.

2లో

**తిరుచ్చి ఉప ఎన్నికల్లో**

# స్టాలిన్!




# మూసీ పేరిట కాంగ్రెస్ దోపిడీ

రూ.16 వేల కోట్లతో అయ్యేదానికి.. రూ.1.5 లక్షల కోట్లా?

అంబర్‌పేట నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్

మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద కుంభకోణం

ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..

పనులన్నీ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే..

రేవంత్‌రెడ్డి కేవలం 'కటింగ్ మాస్టర్'

క్షేత్రస్థాయిలో కష్టపడే వారికే టికెట్లు

రేపటి ఎన్నికల్లో మనమే గెలుస్తాం

అంబర్‌పేట నియోజకవర్గంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది ప్రక్షాళనకు సంబంధించి అసలైన పనులన్నీ గత కేసీఆర్ ప్రభుత్వంలోనే జరిగాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు చూసినా జేబులో కత్తెర వేసుకుని తిరుగుతున్నారని.. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లు, భవనాలను ఆయనే స్వయంగా ప్రారంభించి రిబ్బన్లు కట్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 'ఆయన చీఫ్ మినిస్టర్ కాదు.. కేవలం రిబ్బన్లు కట్ చేసే కటింగ్ మాస్టర్. కేసీఆర్ చేసిన పనులకే రంగులు మార్చి ప్రచారం చేసుకుంటున్నారు' అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం జపించే ఫ్యూచర్ సిటీపై కేటీఆర్ ఈ సందర్భంగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఉన్న నగరంలో కనీసం దోమల మందు కొట్టేటోడు లేడు.. చెత్త ఎత్తేటోడు లేడు.. మోరీలు సాఫ్ చేసేటోడు లేడు.. కరెంట్ ఇచ్చే తెలివి లేదు.. కానీ ఈయన మాత్రం న్యూయార్, లండన్లతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీ కడతారట' అని కేటీఆర్ అని ఎద్దేవా చేశారు.వచ్చే జూలై, ఆగస్టు నెలలో డివిజన్ కమిటీల నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని ే

# ప్రస్తుతానికి ఇబ్బందులు తప్పవు

వలసల విధానాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాం

వీసాల జారీలో మెరుగైన వ్యవస్థ తీసుకొస్తున్నాం

వలసలను స్వాగతించే అతిపెద్ద దేశం అమెరికా

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టీకరణ

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

మార్పుల వల్ల చట్టబద్ధమైన వలసలు ప్రభావితం కాకూడదన్న జైశంకర్

న్యూఢిల్లీ: వీసాల జారీ విషయంలో మరింత మెరుగైన వ్యవస్థను తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. వలసల విధానాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టామని, ఈ మార్పు సమయంలో కొన్ని ఆటంకాలు, ఇబ్బందులు ఉండొచ్చని అన్నారు. చట్టబద్ధమైన వలసదారులకు ప్రయోజనం చేకూర్చేలా అంతిమంగా ఒక సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని తేల్చిచెప్పారు.



2లో

# ఒప్పందానికి చేరువలో..

అమెరికా-- ఇరాన్ ఒప్పందం ఖరారు!

అమెరికా షరతులకు ఇరాన్ అంగీకారం

యురేనియం వదిలించుకోవడానికి సిద్ధం

హార్మూజ్ తెరవడానికి గ్రీన్‌సిగ్నల్

సమయం అనుకూలంగా ఉంది

ఒప్పందానికి తొందరొద్దని చెప్పా

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో కల్లోలానికి తెరదించి.. శాంతి, స్థిరత్వం నెలకొల్పడానికి అడుగులు ముందుకు పడుతున్నాయి. యుద్ధాన్ని ముగించి, హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి, శుద్ధిచేసిన యురేనియం నిల్వలను ఇరాన్ వదులుకునేలా చేసే ఒప్పందానికి అమెరికా చాలా చేరువలోకి వచ్చేసిందని అధికార వర్గాలు స్పష్టంచేశాయి.



2లో



# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

ముత్యంరెడ్డి, కల్పన, పండరి

ఆపై జేసీబీతో గొయ్యితీసి శవం పూడ్చివేత

నారాయణఖేడ్: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా మనూరు మండలం ఎల్గోయి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ హత్య ఉదంతం తొమ్మిది రోజుల అనంతరం ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం..

# కొత్తగా ముగ్గురికి!

(మొదటి పేజీ తరువాయి)

కచ్చితంగా మంత్రివర్గ విస్తరణ చేపట్టేందుకు కాంగ్రెస్ సై కమాండ్ నిర్ణయించింది. దీంతో ఈసారైనా మంత్రి పదవి దక్కించుకోవాలని పలువురు ఆశావహులు ముమ్మర ప్రయత్నాల్లో ఉన్నారు. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు పనితీరు ఆధారంగా కొందరిని మార్చి అవకాశం ఉందన్న ప్రచారం ఉంది. దీంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. సీనియర్ ఎమ్మెల్యేలతో పాటు సామాజిక ప్రాంతీయ సమీకరణ రీత్యా పలువురికి చాన్స్ ఉంటుందన్న టాక్ నడుస్తోంది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హోటా పుట్టిన ఢిల్లీకి చేరుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తనకే అవకాశం కల్పించాలని గతంలోని ఆయన



కోరిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి తన ప్రయత్నాలు ముమ్మరం చేసేందుకు ఢిల్లీ బాట పట్టారు. అయితే తెర వెనుక చాలామంది నేతలు ఢిల్లీ వెళ్లి పెద్దలను కలుస్తున్నట్లు తెలుస్తోంది.

**మరో డిప్యూటీ సీఎం...:** మరో బీసీమంత్రికి డిప్యూటీ సీఎం గా అవకాశం ఇవ్వాలని ప్రతిపాదనపై హైకమాండ్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న ఒక మహిళా మంత్రిత్వ పాటు మరో ఇద్దరు మంత్రులు పదవుల్లో కొనసాగడం పై చర్చలు సాగుతున్నాయి. విజయశాంతితో పాటు కోదండరాంకు ఉన్న అవకాశం పై అంచనాలు వినిపిస్తున్నాయి. పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను క్యాబినెట్లోకి తీసుకొని.. పొన్నం ప్రభాకర్కు ఆ బాధ్యతలు ఇస్తారనే ప్రచారం ఉంది. అయితే మంత్రివర్గ పూర్తి విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి హై కమాండ్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చే పరిస్థితి ఉంది. దీంతో క్యాబినెట్ లోకి ఎవరికి అవకాశం దక్కుతుంది అనే ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 2న మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తోంది.

# తిరుచ్చి ఉప ఎన్నికల్లో స్టాలిన్!

- **పోటీ చేసేందుకు సిద్ధం**
- **అసెంబ్లీలో అడుగుపెట్టడమే వ్యూహం**
- **అన్నా డీఎంకే పరోక్ష మద్దతు**

తమిళనాడు ఎన్నికల ప్రక్రియ ముగిసింది. విజయ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా విజయ్, మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలన ప్రారంభం అయింది. ఇటువంటి తరుణంలో ఇప్పుడు అందరి దృష్టి తిరుచ్చి ఉప ఎన్నికపై పడింది. టి వి కే అధినేత, సీఎం విజయ్ రెండు చోట్ల గెలవడంతో.. తిరుచ్చి కి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. అయితే బైపోల్లో మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ పోటీ చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**మొన్నటి ఎన్నికల్లో ఓటమి..**

స్టాలిన్ మొన్నటి ఎన్నికల్లో కొళత్తూరులో ఓడిపోయారు. అసెంబ్లీకి వెళ్లే అవకాశాన్ని కోల్పోయారు. అయితే ఇప్పుడు తిరుచ్చి రూపంలో ఆయనకు ఒక అవకాశం ఉంది. అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు స్టాలిన్ ఈ అవకాశాన్ని ఎంచుకుంటారనే ప్రచారం తమిళ



మీడియాలో జోరుగా సాగుతోంది. సంప్రదాయ ఓటు బ్యాంకుతోపాటు డీఎంకేకు గట్టిపట్టున్న నియోజకవర్గం ఇది. అందుకే గ్రౌండ్ వర్క్ కు ప్రిపేర్ అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తమిళనాడులో విజయ్ హవా నడుస్తోంది. అయితే బై పోల్స్ మరో ఆరు నెలల తర్వాత జరిగే అవకాశం ఉంది. అప్పటికి ఇదే పరిస్థితి ఉంటుందా లేదా అనే అనుమానం కూడా ఉంది. మొన్నటి ఎన్నికల తరువాత ఒక ఎత్తు.. అధికారం కోసం ఇతర పార్టీలతో కలిసిన తరువాత మరో ఎత్తు అన్నట్టు ఉంది విజయ్ ఇమేజ్ పరిస్థితి. అందుకే స్టాలిన్ పట్టు బిగిస్తున్నట్లు అర్థం అవుతోంది.

**ప్రజల్లో సానుభూతి..**

రాజకీయ అనుభవం ఉన్న స్టాలిన్ ఓడిపోవడం సంచలనం మాత్రమే కాదు. ఆయనపై సానుభూతి కూడా ప్రజల నుంచి వస్తోంది. ఆయన లాంటి నాయకుడు అసెంబ్లీలో ఉండాలని భావన సామాన్య వాటర్లలో వ్యక్తమవుతోంది. పైగా తిరుచ్చి లో విజయ్ ఏకపక్షవిజయం దక్కించుకోలేదు. ఆయన పాతికవేల ఓట్లతోనే గెలిచారు. అది కూడా త్రిముఖ పోటీలో. అయితే ఇప్పుడు డీఎంకే గట్టిగా ప్రయత్నం చేస్తే కచ్చితంగా వర్కౌట్ అవుతుంది. పైగా అన్న డీఎంకే పార్టీని విజయ్ చీల్చారు. ఆ పార్టీ శ్రేణుల్లో విజయ్ పై కోపం ఉంది. అందుకే ఆ ద్రవిడ పార్టీలు రెండు కలిసి స్టాలిన్ కోసం పని చేస్తే మాత్రం సునాయాస విజయం దక్కుతుంది. స్టాలిన్ పోటీ చేస్తే మాత్రం అన్నాడీఎంకే తప్పకుండా మద్దతు తెలిపే అవకాశం ఉంది. మొత్తానికైతే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ ప్రిపరేషన్ లో స్టాలిన్ ఉన్నట్లు తెలుస్తోంది.



## మూసీ పేరిట కాంగ్రెస్ దోపిడీ

కటీఆర్ చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ల కేటాయింపుపై కేటీఆర్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యేల చుట్టూ, పెద్ద నాయకుల చుట్టూ తిరిగితే టికెట్లు రావని.. ఎవరైతే ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారో వారికే గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం నిలబడే నాయకులకే సర్వేల ఆధారంగానే భవిష్యత్‌లో టికెట్లు కేటాయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్/సర్) పై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అత్యంత చురుగ్గా వ్యవహరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఉపాధి, చదువుల కోసం ప్రజలు నిరంతరం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్తుంటారని, కిరాయి ఇండ్లలో మారే క్రమంలో ఓట్ల మార్పిడి జరుగుతుందని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రతి ఒక కార్యకర్త బాధ్యతగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణలో కీలకమైన నాలుగు అంశాలపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

## రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర: రఘునందన్ రావు

రైతులతో రాజకీయాలు చేయడం రేవంత్ కు అలవాటుగా మారిందన్న రఘునందన్ రావు



అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి ప్రజలకు సీఎం తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శ ప్రభుత్వ వైఫల్యాలపై నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామన్న బీజేపీ ఎంపీ రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరిట ప్రత్యేక యాత్రను చేపట్టబోతున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు ఎక్కడ జరిగిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి సీఎం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు నచ్చిన జిల్లాకు వెళ్లి క్షేత్రస్థాయిలో నేరుగా రైతులతో మాట్లాడితే, కొనుగోళ్లు ఎంతవరకు జరిగాయో అసలు నిజాలు తెలుస్తాయని హితవు పలికారు. ఈ రెండు రోజుల యాత్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద తాము నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామని రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేస్తామని, కానీ తమకు కావాల్సింది కేవలం అన్నదాతల సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఒప్పందానికి చేరువలో..

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం దాదాపు ఖరారైనట్లేనని పేర్కొన్నాయి. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని వెల్లడించాయి. అణ్వాయుధ పరీక్షలకు దూరంగా ఉండాలని, శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. అయితే, దీనికి ఇరాన్ ఇప్పటిదాకా బహిరంగంగా అంగీకరించలేదు. ఇరాన్‌తో ఇప్పందం చాలావరకు కుదిరిందని ట్రంప్ శనివారం ప్రకటించారు. ఈ విషయంలో భాగస్వా మిగా ఉన్న మిత్రదేశాలతో మాట్లాడానని చెప్పారు. "ఇరాన్‌తో చర్చలు క్రమబద్ధంగా, నిర్మాణాత్మకంగా సాగుతున్నాయి. సమయం మనకు అనుకూలంగా ఉన్నందున, ఒప్పందానికి తొందరపడవద్దని నా ప్రతినిధులకు తెలియజేశా. ఇరు పక్షాలు కొంత సమయం తీసుకుని సరైన నిర్ణయానికి రావాలి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలి"అంటూ ఆదివారం సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఇరాన్‌తో అమెరికా సంబంధాలు మరింత ఫలవంతంగా మారుతున్నాయని ఉద్ఘాటించారు. ఒప్పందం కుదిరి, ధ్రువీకరించబడి, సంతకం చేసే వరకూ ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, భద్రతా సంబంధాలను నెలకొల్పే అబ్రహం ఒప్పందంలో చేరాలని ఇరాన్‌ను ట్రంప్ ఆహ్వానించారు. అయితే, అణ్వాయుధాన్ని లేదా బాంబును అభివృద్ధి చేయలేమని లేదా సమకూర్చుకోలేమన్న నిజాన్ని ఇరాన్ అర్థం చేసుకోవాలన్నారు.

మరికొన్నిగంటల్లో శుభవార్త: రూబియో

ఇరాన్‌తో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలియజేశారు. రాబోయే కొన్ని గంటల్లోనే శుభవార్త వినే అవకాశం ఉందని చెప్పారు. ఇరాన్‌తో ఒప్పందంపై అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటన చేస్తారని సంకేతాలిచ్చారు. రూబియో ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. వివాదాన్ని పరిష్కరించేందుకు సంబంధిత ముసాయిదాపై గత 48 గంటల్లో జరిగిన చర్చల్లో పురోగతి సాధించామని పేర్కొన్నారు. కానీ, ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వివరించారు.

## ప్రస్తుతానికి ఇబ్బందులు తప్పవు

'ప్రపంచంలో వలసలను స్వాగతించే అతిపెద్ద దేశం అమెరికా'అని ఉద్ఘాటించారు. అక్రమ వలసదార్ల సవాలును పరిష్కరించడానికి వీసాల జారీలో సంస్కరణలు ప్రారంభించామని, ఇందులో భారత్‌ను ఎంతమాత్రం టార్గెట్ చేయడం లేదని వివరణ ఇచ్చారు. ఇటీవలి కాలంలో వీసా, వలస విధానాల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పుల పట్ల భారత్ ఆందోళనను విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. మార్కో రూబియో దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ విధానపరమైన మార్పుల వల్ల చట్టబద్ధమైన వలసలు ప్రతికూలంగా ప్రభావితం కాకూడదని అన్నారు. ఎస్.జైశంకర్, రూబియో ఆదివారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ప్రధానంగా భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. కీలక రంగాల్లో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకోవాలని, కలిసికట్టుగా ముందుకెళ్లాలన్న అభిప్రాయానికి వచ్చారు. అనంతరం ఇరువురు నేతలు ఉమ్మడిగా మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల మధ్య సంబంధాలే భారత్--అమెరికా సంబంధాలకు కీలకమని జైశంకర్ అన్నారు. అమెరికాల వీసాల జారీ విషయంలో భారతీయులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి రూబియోకు తెలియజేశానని వెల్లడించారు. చట్టబద్ధంగా వెళ్లేవారిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని కోరానని పేర్కొన్నారు. అక్రమ వలసలను అరికట్టే విషయంలో అమెరికాకు సహకరిస్తున్నామని గుర్తుచేశారు. చట్టబద్ధమైన వలసలకు అడ్డంకులు సృష్టించవద్దని అమెరికాకు సూచించారు. అన్నింటికంటే ముఖ్యంగా రెండు దేశాల వ్యాపార, సాంకేతిక, పరిశోధన సహకారానికి వలసలు కీలకమని ఉద్ఘాటించారు. హెచ్--1బీ వీసా నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం కఠినతరం చేయడం భారతీయులకు శరాఘాతంగా మారింది. గ్రీన్ కార్డు విషయలోనూ వారు ఆందోళనకు గురవుతున్నారు. గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే స్వదేశానికి వెళ్లేలా నిబంధన తీసుకొచ్చారు. అమెరికా తన విదేశాంగ విధానాన్ని 'అమెరికా ఫస్ట్'గా నిర్దేశించుకుందని, భారతదేశానికి 'ఇండియా ఫస్ట్'విధానం ఉందని జైశంకర్ అన్నారు. స్వదేశీ జాతీయ ప్రయోజనాకు ఇరుదేశాలు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని వివరించారు. గ్రీన్ కార్డ్ నిబంధనల్లో మార్పులపై ప్రశ్నకు రూబియో సమాధానమిస్తూ.. ప్రస్తుత వ్యవస్థను సంస్కరించే సమగ్ర విధానంలో ఇది ఒక భాగమని వెల్లడించారు. అమెరికాలో వలస సంక్షోభం నెలకొందని అంగీకరించారు. ఇది భారతదేశం వల్ల జరిగిందని తాను చెప్పడం లేదన్నారు. గత కొన్నేళ్లుగా 2 కోట్ల మందికి పైగా ప్రజలు చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించారని, ఆ సవాలును పరిష్కరించాల్సి ఉందని వివరించారు. ప్రస్తుత వ్యవస్థను సంస్కరించే ప్రక్రియలో భారత్ తమ లక్ష్యం కాదని బదులిచ్చారు. ఎప్పుడైనా ఒక సంస్కరణను చేపట్టినప్పుడు, ప్రజలు భాగస్వాములయ్యే వ్యవస్థలో మార్పు చేసినప్పుడు.. కొన్ని ఇబ్బందులను, అవరోధాలను సృష్టించే ఒక పరివర్తన కాలం ఉంటుందని వ్యాఖ్యానించారు. మన గమ్యం ఒక మెరుగైన వ్యవస్థగా, మరింత సమర్థవంతమైన వ్యవస్థగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న దానికంటే మెరుగైన, సుస్థిరమైన వీసా విధానాన్ని తీసుకురాబోతున్నామని వెల్లడించారు. అమెరికాలో భారతీయులు జాత్యహంకారాన్ని ఎదుర్కొంటున్నారనే ఆరోపణల్లో నిజం లేదని మార్కో రూబియో తెలిపారు.

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు పొడిగించారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు.భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన చంబనోళ్ల ముత్యంరెడ్డి (36)తో 13ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పదేళ్లలోపు కూతురు, కుమారు డు ఉన్నాడు. మృతుడు ముత్యంరెడ్డి నారాయణఖేడ్ పట్టణంలో మోటారు వైండింగ్ మెకానిక్‌గా పనిచేస్తున్నా డు. కల్పన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేసి ఈ మధ్య కాలంలో ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా చేరింది. కాగా ఈ నెల 16వ తేదీ నుంచి ముత్యంరెడ్డి కనిపించకుండా పోయాడు. దీంతో తన భర్త కనిపించడం లేదని కుటుంబీకులతో కలిసి కల్పన నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 18న ఫిర్యాదు చేసింది.పోలీసులు ముత్యంరెడ్డి కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో కేసును సవాల్‌గా తీసుకున్నారు. భార్య కల్పన ఫోన్ కాల్స్‌పై నిఘాపెట్టగా 16న తన ప్రియుడైన మనూరు మండలం ఎల్గోయికి చెందిన గైని పండరి అలియాస్ చింటుతో చాలా సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా ముత్యంరెడ్డిని హత్యచేసి ఎల్గోయిలోని పండరి చేనులో మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు నేరం అంగీకరించారు. పోలీసులు ఆదివారం గోతిలోంచి మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్రవర్ణాల నాయకులు రజక ప్రజాప్రతినిధులపై పక్షపాత ధోరణి ఆపాలన్న- కేతూరి శివన్న

## రజక సర్పంచ్ లపై దాడులను ఖండిస్తున్నామన్న- గోపి రజక

## ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలన్న - బుద్దారం శివకుమార్

**మహబూబ్నగర్, మే 24(ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎలక్షన్స్ లో గెలుపొందిన రజక ప్రజాప్రతినిధులపై అనేక రకాలుగా దాడులు, మానసిక ఒత్తిడ్లు, అభివృద్ధికి ఆటంకాలు ఏర్పర్చుతూ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్న అగ్రవర్ణాల నాయకులు ఇకనైనా ఆపాలని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బుద్ధ భవనంలో జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న,పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.రాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు.

**రజక సర్పంచ్ లపై దాడులను ఖండిస్తున్నాం**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన రజక ప్రజాప్రతినిధులపై దాడులు కొనసాగిస్తే ప్రభుత్వం బాధ్యత వహించాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు.ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలి. ప్రజలచేత ఎన్నుకోబడిన రజక సర్పంచ్ లుగా గ్రామాల్లో సుపరిపాలన అందిస్తున్న తరుణంలో అన్ని వర్గాల ప్రజలు చేయుతనందించి రాజ్యాంగ బద్దంగా పాలన అందిస్తున్న నాయకులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అన్నారు. ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఆలూరి బీమన్న, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. సతీష్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు,కె.యాదయ్య ,సిహెచ్ ఆంజనేయులు,చెన్నంగారి విజయ్,దళిత నాయకులు దానియాల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

రైతుల నుండి హమాలీల పేరుతో సుతిలి పేరుతో వసూలు చేస్తున్న అక్రమ వసూళ్లను అరికట్టాలి..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు





**సంస్థాన్ నారాయణపురం, మే 24(ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు బాంధవుడు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ధాన్యం సేకరణలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు సుతిలి,గోనె బస్తాలు మరియు హమాలి కూలీల డబ్బులను రైతులకు ఉచితంగా అందిస్తుంటే పట్టి డబ్బులను తెలంగాణ రైతాంగానికి అందించకుండా, తిరిగి రైతుల దగ్గర నుంచే క్వింటాలుకు ?40 చొప్పున హమాలి డబ్బులు వసూలు చేస్తూ,సుతిలి కూడా మీరే తెచ్చుకోవాలని రైతులకు చెప్పడం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు టెంట్ లాంటి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకుండా రైతుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ నిలువు దోపిడీకి పాల్పడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారుల తీరు వెంటనే మార్చుకోకపోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, ఉపసర్పంచులు బండమీది కిరణ్,ఎలిజాల శీను,మెరుగు సైదులు మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, కార్యదర్శులు కోడూరు బీరప్ప, నర్రి లక్ష్మీనరసింహ, పార్టీ సీనియర్ నాయకులు భూసా శీను,అంతటి సురేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాట్కూరి శ్రీకాంత్ గౌడ్,మొగుదాల సురేష్ గౌడ్ మొగుదాల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరుమున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు ఎం ఏ . ఇంతియాజ్ ఇర్ఫాన్ఇక్బాల్ కి ఆత్మీయ సన్మానం...



**ఆలేరు మే 24 ప్రభాత సూర్య:** ఆలేరు పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యురాలు ఎం ఏ. ఇంతియాజ్ ఇర్ఫాన్ఇక్బాల్ ని ఆదివారం రోజున ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఐ ఎన్ టి యు సీ) యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రజెండా భుజాన వేసుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ. ఇక్బాల్ సతీమణి ఇంతియాజ్ ఇర్ఫాన్కి కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు మరియు సిపిఎం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మునుముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు..

# పేదలకు కష్ట సమయంలో అండగా ఉంటాం

## యువనేత నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ, మే 24:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు తండాకు చెందిన పానుగోతు ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ఆయన గృహంలో పరామర్శించారు. ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మానవతా దృక్పథంతో రూ.15,000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ, ప్రజలకు కష్టసమయంలో అండగా ఉండటం తన బాధ్యతని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజల పక్షాన నిలుస్తానని తెలిపారు.ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన సిద్ధార్థని బిఆర్ఎస్ నాయకులు,కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట చౌగాని బిక్షం గౌడ్, ధనావత్ బాలాజీనాయక్, పానుగోతూ ఈశ్వర్ నాయక్, కిషన్ నాయక్ , ఎండి.షోయబ్ ఖాన్, బోడనాయక్, శంకర్ నాయక్, నాగేష్, సైదా పటేల్, సిహెచ్ రాంబాబు, పి నగేష్, సైదులు, దీప్లా యశ్వంత్, ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.నగదు బహుమతి



**ప్రభాత సూర్య చండూరు:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.నగదు బహుమతి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం........26-05-2026 మంగళవారం రోజున మునుగోడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడును 63 ప్రభుత్వ పాఠశాలలు 192 మంది విద్యార్థిని విద్యార్థులు 32,20,000/- (32 లక్షల 20వేలు) రూపాయల నగదు బహుమతి ప్రోత్సాహకాలు 2025-2026 విద్యా సంవత్సరంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి 25000/- రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన వారికి 15000/- రూపాయలు తృతీయ స్థానం సాధించిన వారికి 10000/- రూపాయల నగదు ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుంది . అందరు విద్యార్థులు పాల్గొనాలని చండూర్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలియజేశారు .

# స్వయం ఉపాధికి అండగా ఎం.డీ.ఆర్. ఫౌండేషన్

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళకు కుట్టు యంత్రం అందజేత




**పటాన్చెరు, మే 24,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీకి చెందిన ఓ మహిళ కుటుంబ ఆర్థిక సమస్యలతో ఎం.డీ.ఆర్. ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆశ్రయించింది. తన పరిస్థితిని వివరించి ఉపాధి అవకాశానికి సహాయం కోరింది. ఆమె సమస్యను తెలుసుకున్న ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా కుట్టు యంత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాధ్యమైనంత సహాయం అందించడమే ఎండీఆర్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అవసరంలో ఉన్న వారికి ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు.సహాయం పొందిన మహిళ, తనకు ఉపాధి మార్గాన్ని చూపిన ఎండీఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి కి సన్మానోత్సవం



**ఆలేరు మే 24 ప్రభాత సూర్య..:** బందు సేవా మండలి ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో జరిగిన మహా సన్మానోత్సవము భాగంగా తెలంగాణ శ్రమ శక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి ని ఆదివారం మాదిగ మహా శక్తి అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ చిలుకు స్వామిని అభినందిస్తూ మట్టిలో పుట్టిన మాణిక్యంలా మన జాతిలో చిలుకు స్వామి పుట్టడం చాలా గర్వించ దగ్గ విషయమని అన్నారు .మరియు ట్రాక్మెన్ గా పనిచేస్తూ సౌత్ ఇండియాలోనే ఒక రైల్వే విభాగానికి కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం ఆయన యొక్క శ్రమకు నిదర్శనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన శ్రమను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును ప్రధానం చేయడం యా వత్తు తెలంగాణ నాలుకోట్ల మందికి గర్వకారణమని అన్నారు. డాక్టర్ చిలుక స్వామిని ఎంతోమంది నాయకులు ప్రజలు ఆదర్శంగా తీసుకుని మీరందరూ వారి లాగా మీ పనులలో గొప్ప ప్రాధాన్యత చూపించి ముందుకెళ్లాలని తెలిపారు. వారు చేసినటువంటి గొప్ప కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వే రిటైర్డ్ అధికారి భరత భూషణ్ ,బీసీ గురుకుల కార్యదర్శి మల్లయ్య పట్టు, ప్రొఫెసర్ ముత్తయ్య , ప్రొఫెసర్ మల్లేశం, జేబీ రాజు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ అలెగ్జాండర్ , గొల్లపల్లి దయానంద్ , హైకోర్టు జీపీ గడ్డం వీరు, వివిధ శాఖల రైల్వే ఉద్యోగస్తులు బంద్ సేవ మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం...

**ఆలేరు మే 24 ప్రభాత సూర్య...:** ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ కాదూరి అచ్చయ్య రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చర్ శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు , గిట్టుబాటు ధర పెంచి ఇవ్వాలని బిజెపి పార్టీ ప్రభుత్వానికి ముందస్తుగా సూచన చేసినప్పటికీ , ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 40 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇంకా 60 శాతం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీన రైతు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు, ఎంపీలు మరియు ఎమ్మెల్యేలతో కలిసి బస్సు యాత్ర నిర్వహించబడుతుందన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి



చిరిగే శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు గత నెల రోజుల క్రితం బోనగిరి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారని, అప్పటికే ప్రభుత్వనికి పలు సూచనలు చేశారని అమలు చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ ,మండల అధ్యక్షులు నంద గంగేష్ ,పూజారి కుమారస్వామి , యాదగిరిగుట్ట టౌన్ ప్రెసిడెంట్ కర్రె ప్రవీణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్డేమాన్ నరేందర్, జిల్లా నాయకులు జంపాల శ్రీనివాస్ మండల కార్యదర్శి బైరి మహేందర్ , బీజేవైఎం మండల కార్యదర్శి గిరి బోయిన పరుశరాములు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల టాపర్ విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ నగదు ప్రోత్సాహకాలు





## యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

**ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి :మే 24:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌లు కు అండగా నిలిచిన బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఇబ్రహీంపట్నం పరిధి ఆదివారం ఉప్పరిగూడలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్‌పూర్‌మెట్ పలు మండలాలు , అలాగే ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, తుర్కయాంజల్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, నుంచి టాపర్‌లుగా నిలిచిన ప్రతి విద్యాసంస్థకు చెందిన ముగ్గురు విద్యార్థులను సన్మానించారు. వారికి నగదు బహుమతులతో పాటు తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి ఎడ్మ మాధవ రెడ్డి, 'ద మిషన్' ఫౌండర్, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు హాజరయ్యారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇస్తూ నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతలను గుర్తుచేశారు. విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా నిలవాలని సూచించారు. నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి గంజాయి, డ్రగ్స్ వ్యతిరేకంగా పాటల ద్వారా అవగాహన కల్పించారు.'ద మిషన్' ఫౌండర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే తల్లిదండ్రుల కలలను నిజం చేయగలరని అన్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే దేశానికి వెన్నెముకలాంటివారని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తి వారిలో ఉంటుందని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన విద్యార్థులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఉన్నత విద్యాభ్యాసానికి తాను అండగా ఉంటానని బూడిద రామ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బిఆర్ఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 197 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రోత్సాహకాలు అందజేశారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ



## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్చెరు, మే 24,ప్రభాత సూర్య :** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచుగూడెం వార్డులలో 15 కోట్ల రూపాయల అంచనా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం స్థానిక మున్సిపల్ పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని 5 మున్సిపాలిటీలలో ప్రజలు నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, రక్షిత మంచినీరు అందించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అందించే నిధులతో పాటు..పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోల్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి,లావణ్య, పట్లోల లత రెడ్డి, పాశం ఊర్మిళ రెడ్డి, రమేష్, చిమల్దారి రమేష్, పట్లోల్ల అంజలి రెడ్డి, అంబిలి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సుమతి, సల్మాన్ ఖాన్, నసీమ బేగం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామచందర్, నర్సింలు, జంగారెడ్డి, బండి శంకర్, అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వడదెబ్బకు మృతి చెందిన వెంకటేష్..



**ఆలేరు మే 24 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కామిటికారి వెంకటేష్ ( వయసు 47) ఆదివారం వడదెబ్బ కారణంగా మృతి చెందారు. ( అలియాస్ చిన్న) ఒక ప్రైవేటు షాప్ లో పనిచేసేవాడు.మృతునికి భార్య రేఖ,కుమారుడు లోకేష్)(8),కూతురు ఐశ్వర్య(6) లు ఉన్నారు 'పేద కుటుంబానికి చెందిన వారి కుటుంబాన్ని మరింత పేదరికంలోకి నెట్టింది.కుటుంబ పెద్ద దిక్కు మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లోకి మారింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**గట్టుపల్ ప్రభాత సూర్య మే24:** గట్టుపల్ మండలం తేరేటి పెల్లి గ్రామంలో.సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి పెన్నిధి అని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరి శంకర్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తము నాలుగు లక్షల రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గిరి శంకర్, సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లమల్ల వెంకటరమణ రెడ్డి, గిరి సత్తయ్య, చల్లమల్ల ఇంద్రారెడ్డి, బండారి ఆంజనేయులు, మాదగోని అచ్చయ్య, చెరుపల్లి వెంకటేశము, బండారి శ్రీకాంత్, వార్డు మెంబర్లు వరకాల ధనుంజయ, బండ శ్రీశైలము తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ , ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ మే 24:-( ప్రభాత సూర్య):** దామరచర్ల మండలం నర్సాపురం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి పేదలకు నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ లు అన్నారు. దామరచర్ల మండలం నర్సాపురం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంతింటి కలను నెరవేర్చిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం, ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందం చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు.రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు.ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, సర్పంచ్ బెజ్జం సాయి, గ్రామసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధంతో సామాన్యుడిపై మోయలేని భారం..

## సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తీవ్ర ఆందోళన





**ఆలేరు మే 24 ప్రభాత సూర్య:** అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై జరుపుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఏర్పడిన సంక్షోభం భారతదేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడిందని వారి వంటింటి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోందని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆలేరులో నూతనంగా ఎన్నికైన జూవీ నాయకులు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు హీూ ఇంతియాజ్ ఇర్ఫాన్ అభినందన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన “అంతర్జాతీయ యుద్ధాలు - దేశీయ నిత్యావసరాల ధరలపై ప్రభావం” అనే సెమినార్‌కు జూవీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ?ఈ సందర్భంగా జరిగిన సెమినార్ లో ఎండి జహంగీర్ మాట్లాడుతూ భారతదేశం తన అవసరాలకు కావాల్సిన ముడిచమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుందని ఆయన గుర్తుచేశారు. ఇరాన్ ‘స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్’ జలమార్గాన్ని మూసివేయడంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయని, దీనివల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. లారీల రవాణా ఛార్జీలు పెరగడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కూరగాయలు, వంటనూనెల ధరలు మార్కెట్లో సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరాయని మండిపడ్డారు. నిత్యం వాడే సబ్బులు, ప్యాకేజ్డ్ వస్తువులపై కంపెనీలు భారాలు మోపుతున్నాయని విమర్శించారు.

?యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా రసాయన ఎరువుల ముడిపదార్థాల సరఫరా దెబ్బతిని, దేశంలో ఎరువుల కొరత, ధరల పెరుగుదల ఏర్పడిందని, దీనికి తోడు డీజిల్ ధరల పెరుగుదల వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముడిచమురు దిగుమతుల కోసం దేశం ఎక్కువ డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ తీవ్రంగా పడిపోతోందని, ఫలితంగా విదేశాల నుండి వచ్చే ప్రతీ వస్తువు ప్రియమవుతోందని అన్నారు. ఒక సగటు కుటుంబంపై నెలకు కనీసం రూ. 2,500 ల అదనపు భారం పడుతున్నా కేంద్ర ప్రభుత్వం ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.?యుద్ధాల పేరుతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశాలు అంతర్జాతీయ కార్పొరేట్ శక్తులు, చేస్తున్న దాడుల వల్ల ఇక్కడ ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు నలిగిపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ?అనంతరం ఐ ఎన్ టి యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, సిపిఎం నాయకులు ఘనంగా పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య జూకంటి పౌలు వడ్డేమాన్ ఘనగాని మల్లేష్ బాలరాజు మొరిగాడి మహేష్ చెన్న రాజేష్ మాదాని నవీన్ యాసారపు ప్రసాద్ కాసుల నరేష్ మోరీ గాడి అజయ్ ముప్పిడి యాదగిరి సంఘీ రాజు పిక్క గణేష్ చింతల సరిత నాగరాజు మహిళా సంఘం నాయకులు మోరిగాడి భాగ్యలక్ష్మి మోరీగాడి స్వరూప. ఘనగాని భాగ్యలక్ష్మి మొరిగాడి మహాలక్ష్మి అనిత. బొప్పిడి యశోద తదితరులు పాల్గొన్నారు..



## పాత కక్షలు గొడవమనసులోపెట్టుకొని ఇద్దరు వ్యక్తులువ్యక్తి పై దాడి.......



**ప్రభాత సూర్య చండూర్:** తేదీ 24.5.2026 రోజున మధ్యాహ్నం అందాజ 03.30 గంటల సమయంలో చండూరు మార్కెట్ యార్డ్ నందు పాత గొడవలు మనసులో పెట్టుకొని చండూరు టౌన్ కు చెందిన నాగిళ్ల నరేష్ మరియు భూషిపాక విజయ్ అను ఇద్దరు వ్యక్తులు ధోటి శివ పై కత్తితో దాడి చేయగా దోటి శివ కు ఎడమ భుజం పైన, కడుపు వద్ద రక్త గాయాలు అయినవి. ఇట్టి ఘటనపై ధోటి శివ ఫిర్యాదు మేరకు FIR నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, మే 24,ప్రభాత సూర్య :** విదేశీ పర్యటనను దిగ్విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కి చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల హరీష్ రావు కుమారుడు ఆర్చిష్మాన్ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్, జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్ రావు సైతం కలుసుకున్నారు.

## సముద్రాల సత్యం ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం...



**ఆలేరు మే 24 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఆదివారం రోజున ఆర్య వైశ్య సంఘ నాయకుడు మరియు వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ సముద్రాల సత్యం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘపట్టణ అధ్యక్షుడు ఐడియా సముద్రాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు పసుపునూరి వీరేశం, సముద్రాల రవి, అయిత వెంకటేష్, సిహెచ్ ప్రకాష్, తాటికొండ ఉపేందర్, పట్టు శ్రీనివాస్, దిలావర్పూర్ శ్రీనివాస్, నాగబండి జగదీష్, ప్రొద్దుటూరు మల్లయ్య, ములుగు అమర్ తదితరులు పాల్గొన్నారు.


## మే 30న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి: మల్లు రవి

### పార్టీ క్యాడర్ అంతా కలిసి పనిచేయాలన్న మల్లు రవి

### ప్రస్తుతం ఎమ్మెల్యే యశస్విని విదేశాల్లో ఉన్నారని వెల్లడి

### ఇరు వర్గాల మధ్య సమస్యలను పరిష్కరిస్తామన్న రవి

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన అంతర్గత విభేదాల పరిష్కారానికి అధిష్ఠానం రంగంలోకి దిగింది. పార్టీ బలోపేతం కోసం నేతలు, క్యాడర్ అంతా కలిసి పనిచేయాలని ఎంపీ, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిణామాలపై హైదరాబాద్‌లో స్థానిక నేతలతో భేటీ అయిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ వివాదానికి సంబంధించి ఝాన్సీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారని, అయితే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉండటం వల్ల రాలేకపోయారని తెలిపారు. ఎమ్మెల్యే తిరిగొచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి మే 30వ తేదీన కమిటీ ముందుకు హాజరుకావాలని సూచించినట్లు మల్లు రవి పేర్కొన్నారు. పాలకుర్తిలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ స్థానిక నేతలు హరిప్రసాద్, కృష్ణ కిషోర్‌లపై ఎమ్మెల్యే వర్గం ఫిర్యాదు చేయగా.. మరోవైపు ఎమ్మెల్యే, ఝాన్సీ రెడ్డిలు క్యాడర్‌ను పట్టించుకోకుండా వేధిస్తున్నారంటూ కౌంటర్ ఫిర్యాదులు అందాయని ఆయన వివరించారు.



## బొద్దింకల రథచక్రాల్

**కూకట్ పల్లి, మే 24 (ప్రభాత సూర్య):**

వస్తున్నాయ్ వస్తున్నాయ్
బొద్దింకల రథచక్రాల్
యేళ్ళకేండ్లుగా పేరుకుపోయిన అవినీతి అంతానికి
నల్లదనం, నిరుద్యోగం
నల్లకోటు నీతిబాహ్యం
పచ్చరాతల శకునిగాళ్ళ
రాజకీయ కార్పోరేట్ల
చెదపట్టిన చెరలనుండి
స్వేచ్ఛను ప్రకటించే
కాక్రోచ్ లు సంఘటితమై
వస్తున్నాయ్.. వస్తున్నాయ్.

మనువాదం అసమానం
మనిషిమనుగడపై
మాంసపు ఖేదం
దరిద్ర దరిత్రి దావానంలా
నిత్యం రగిలే కాష్టంనార్పగ
వస్తున్నాయ్ వస్తున్నాయ్
కాక్రోచ్ రక్షక
రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తున్నాయ్...

పదండి ముందుకు
పదండి దన్నుగ
ప్రగతి పథానికి
మార్గంచూపే
కాక్రోచ్ దండులో
కథం తొక్కుతూ కార్పోరేటుల
కుటిలత కూల్చే
కార్యదీక్షలో కరములు కలుపుతూ..

–కొందూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్
ఎస్ పిటియు, హైదరాబాద్.

## శుభకార్యంలో మిగిలిన ఆహారాన్ని వెయ్యి మందికి అందజేసి సొసైటీ నిర్వాహకులు





**మిర్యాలగూడ, మే 24:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణ ఎన్ఎస్పీ క్యాంపులో ఆదివారం జరిగిన ఒక శుభకార్యంలో సుమారు 1,000 మందికి సరిపడా భోజనం మిగిలిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే విజయ్ భాస్కర్ రావు ఫాతిమా ఎన్విరాంన్మెంటల్ డవలప్మెంట్ సొసైటీ ఎండీ.పర్వేజ్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమయం వృధా చేయకుండా టీం సభ్యులు రహిమత్, తనజ్ టాటా ఏస్ వాహనంలో బయలుదేరి, బొంత శివ మిత్రబృందం సహకారంతో టాక రోడ్, సిక్ బజార్, దుర్గానగర్ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటుంబాలకు భోజనం అందించారు. ఈ రోజుల్లో పూర్తిగా ఆహారం లేని వాళ్ళు చాలా అరుదు. ఒక పూట కష్టపడి సంపాదించిన డబ్బు ఆదా అయితే ఆ కుటుంబానికి ఎంతో మేలు. చేసే చిన్న సేవ వల్ల వాళ్ల ఆహారం వృధా కాలేదు, ఒక పూట కడుపు నిండింది, వాళ్ల శ్రమ కాస్త తగ్గింది. గొప్ప కార్యక్రమానికి సహకరించిన విజయ్ భాస్కర్ రావు,రహిమత్, తనజ్, బొంత శివలు, 3వాహనం, సమయం కేటాయించిన ప్రతి ఒక్క మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై సోషల్ మీడియా దాడులు ఆపాలి

### మేధావులను వేధించడం సమాజానికి ప్రమాదకరం: బొడ్డు శ్రీధర్

### అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి



**గండిపేట్. ( సూర్యా ప్రతినిధి ):** ప్రఖ్యాత విద్యావేత్త, రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ పాత్రికేయుడు ప్రొఫెసర్ నాగేశ్వర రావును సోషల్ మీడియా వేదికగా వేధించడం అత్యంత దురదృష్టక రమని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ రాజకీయాలపై విశ్లేషణాత్మక వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న అరుదైన మేధావి అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలనే లక్ష్యంతో రాజ్యాంగం, చట్టాల పరిధిలో ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తి అని కొనియాడారు. సమా జంలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రజలకు సేవలందించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జీవితాంతం కులాలకు అతీతంగా సమాజమే తన కుటుంబంగా భావిస్తూ జీవిస్తున్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని కొందరు సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మేధావులను, ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తులను భయపెట్టే ప్రయత్నాలు ఆపాలని బొడ్డు శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే స్పందించి సోషల్ మీడియాలో వేధింపులకు పాల్పడుతున్న అల్లరి మూకలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు




## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విమర్శలు

**20 ఏళ్లుగా లేని అవగాహన ఇప్పుడొచ్చిందా?**

**రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే మా షెడ్ల కూల్చివేత.**

**గండిపేట్ : ( సూర్యా ప్రతినిధి ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణల అంశంపై స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం ఇవ్వడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్ బుద్ధ భవన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం పెద్ద విడ్డూరమని, ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టే డ్రామా అని ఆయన విమర్శించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాష్ గౌడ్‌కు, ఇప్పుడు అకస్మాత్తుగా చెరువులు, కుంటలు గుర్తుకు రావడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున కబ్జాలు జరగడానికి ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. శంషాబాద్ ప్రాంతంలో జరుగుతున్న భూ కుంభకోణాలను తాను ఆధారాలతో సహా బయటపెడుతున్నందుకే, తనను భయపెట్టేందుకు ఇలాంటి పిల్లిమొగ్గలు వేస్తున్నారని మండిపడ్డారు. 1987లో తమ తాత కొనుగోలు చేసిన చట్టబద్ధమైన వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమల షెడ్లను, పోలీసుల సహకారంతో కూల్చివేయడం శుద్ధ రాజకీయం అని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పేరుతో కావాలనే కక్షసాధింపుకు పాల్పడ్డారని, ఈ వ్యవహారం ప్రస్తుతం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, కేవలం సెలెక్టివ్‌గా కాకుండా నియోజకవర్గంలోని క్రింది ప్రధాన అక్రమాలపై కూడా హైడ్రాకు ఫిర్యాదు చేయాలని శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. టీఎన్‌జీఓస్ కాలనీ పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన అపార్ట్‌మెంట్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ?మైలార్‌దేవ్‌పల్లి (సర్వే నెం. 156/1) ప్రభుత్వ భూములను అక్రమంగా లేఅవుట్లుగా మార్చి విక్రయించిన వ్యవహారంపై ఫిర్యాదు చేయాలి. ?గన్సీమియాగూడ (శంషాబాద్) పేద రైతుల భూములను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుని నిర్మించిన అక్రమ గోదాములను కూల్చివేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అవినీతి, అక్రమాలకు వ్యతిరేకమని.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన ప్రతి భూ కుంభకోణాన్ని ప్రజల ముందు ఉంచుతామని ఆయన హెచ్చరిం చారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నారాగూడెం మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ నిఖిల్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు....ఎమ్మెల్యే బిఎల్ఆర్

**కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి ఇంట్లో నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మాడ్గులపల్లి//(మే 24) ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన నిబద్ధత నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు..నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నేషనల్ హైవే161AA

**ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన బాధితుల అర్ధనాదాలు ప్రభుత్వానికి పట్టవా**

**రోడ్డున పడ్డ వందలాది కుటుంబలు ఆదుకునే వారెవరు**

**ఇంత జరుగుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు**

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 23:** నేషనల్ హైవే 161ూూా పైన రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది కుటుంబాలు ఆగమాగుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణ కాకుండా దాదాపుగా 15 సంవత్సరాల దాటుతుందని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. విషయం ఏదైనా ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. అందుకే ఈ రోడ్డు విస్తరణ కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నారు. సంగారెడ్డి- గజ్వేల్ నేషనల్ 161 ూూాప్రధాన రహదారి రోజు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారుతుంది. ఈ రహదారిపై ప్రతిరోజు ఎక్కడో ఒక ప్రదేశంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కుటుంబ పెద్దలను కోల్పోయిన వారి అర్ధనాదాలు వినిపిస్తూనే ఉన్నాయి. అయినప్పటికిని ఈ రహదారి అభివృద్ధిపై ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తూనే ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజల అవసరాలకు తగినట్టుగా ఈ రహదారి అభివృద్ధి చెందకపోవడం బాధాకరమైన విషయం, అలాగే పెరిగిన రద్దీకి అనుగుణంగా మౌలిక వసతులు లేకపోవడం ప్రధాన సమస్యలుగా మారాయని తెలుస్తుంది. ముఖ్యంగా ప్రైవేట్ వాహనాలు, భారీ వాహనాలు, టు వీలర్ మోటార్ సైకిల్, ఒకే రహదారిపై ప్రయాణించడంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాధా ని నేషనల్ హైవే గా నామకరణం చేసినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతుంది. రోడ్డు వెడల్పు తక్కువ ఉండడంతో, కొన్ని ప్రాంతాలలో రోడ్డు కృంగిపోవడం, సరైన సిగ్నలింగ్ లేకపోవడం, రాత్రి వేళల్లో లైటింగ్ సౌకర్యం లేకపోవడం, ఈ ప్రమాదాలకు కారణం అవుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి వెంట ఎంతోమంది చనిపోతే గాని ప్రభుత్వాలు కళ్ళు తెరవయ్యా అని స్థానిక ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన ఎన్నో కుటుంబాల కథనాలు ఈ మార్గం దారుణ పరిస్థితిలను గుర్తు చేస్తున్నాయి. ప్రతి ప్రమాదం తర్వాత అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్ప ఈ రహదారి విస్తరణ కోసం ఏ ఒక్క అధికారి ప్రయత్నాలు కొనసాగించిన పరిస్థితి కనబడడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ప్రజా సంఘాల నాయకులు, రైతులు, మహిళలు, ప్రజలు సంగారెడ్డి గజ్వేల్ ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకర మార్పుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైట్లు,





డివైడర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రహదారి విస్తరణ కోసం చర్యలు చేపట్టాలని గజ్వేల్ - సంగారెడ్డి ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించాలని లేదంటే ఈ రహదారిపై ఇంకా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక అలాంటి ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ఈ రహదారి విస్తరణ కొనసాగించాలని స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు కోరుతున్నారు.

ఎంఆర్పిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ మాట్లాడుతూ సంగారెడ్డి- గజ్వేల్ నేషనల్ హైవే 161ూూా ప్రమాదాలకు నెలవైనదని ఆయన అన్నారు. ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల వివరాలను ప్రభుత్వం ఈ మధ్యనే విడుదల చేసిందని 2025 - 2026 సంవత్సరాలకు గాను 425 ప్రమాదాలు జరిగితే అందులో 100కు పైచిలుకు మంది చనిపోయారని బుచ్చింద్ర మాదిగ తెలిపారు. ఈరాదరిని జాతీయ రహదారిగా ప్రకటించిన ఇప్పటివరకు ఈ రహదారిని అభివృద్ధి చేయలేదని అన్నారు. అలాగే ఇప్పుడున్న రహదారిపై అనేక చోట్ల గుంతల మయంగా ఉండి ప్రమాదాలు జరుగుతా ఉన్నాయని అయినా కూడా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఆయన తెలిపారు. ఈ మధ్యనే నర్సాపూర్ ప్రాంతంలోని ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన ఓ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. అలాగే దౌల్తాబాద్కు దగ్గరలో ఉన్న ఓ పరిశ్రమ వద్ద జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు వారం రోజుల తర్వాత ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో బాధితులు వారి కుటుంబ సభ్యుల అర్ధనాదలు పాలకులకు అర్థం కావటం లేదని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ రహదారిని అభివృద్ధి చేసి నాలుగు లైన్లుగా నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

**ఎంఏ హకీం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ**

హకీమ్ మాట్లాడుతూ గజ్వేల్ - సంగారెడ్డి ప్రధాన రహదారి రోజురోజుకు రద్దీ పెరుగుతూ ఉండడంతో ఈ రోడ్డుపైన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వారానికి ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, ప్రమాదాలు జరుగుతున్న కుటుంబంలో అనేకమంది ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. వాస్తవానికి రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృశ్య రోడ్డు వెడల్పు చేయవలసిన నేషనల్ హైవే అథారిటీ వాళ్లు ఈ విషయాన్ని గ్రహించి ఈ రోడ్డును వెడల్పు చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అటు రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ఈ విషయాన్ని గ్రహించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, లేదంటే ఈ రోడ్డుపై ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు పోవాల్సి వస్తుందని తెలిపారు. గజ్వేల్ - సంగారెడ్డి రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించి చాలా కాలం కావస్తున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరించిన పాపాన పోలేదని ఇప్పటికైనా కేంద్ర మంత్రి నితిన్ ఘడ్ గారి కి మేము విన్నవించడమేమంటే ఈ రోడ్డును వెంటనే విస్తరించి అమాయక ప్రజల ప్రాణాలను పోకుండా చూడాలని ఆయన కోరారు.

# హైదరాబాద్‌లో కార్ రేసర్ల వీరంగం.. అడ్డుకున్న కానిస్టేబుల్‌కు గాయం

**హైదరాబాద్ మాదాపూర్‌లో అర్ధరాత్రి కార్ రేసింగ్‌ల హల్‌చల్.అడ్డుకున్న కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టిన యువకుడు**

**ప్రమాదంలో కానిస్టేబుల్ రమేష్ చేతికి ఫ్రాక్చర్.. కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు**

**వారాంతపు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 294 మందిపై కేసులు**

హైదరాబాద్‌లోని ఐటీ హబ్ మాదాపూర్‌లో యువకులు మరోసారి బరితెగించారు. అర్ధరాత్రి కార్ రేసింగ్‌తో హల్‌చల్ సృష్టించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టడంతో అతడి చేతికి ఫ్రాక్చర్ అయింది. మాదాపూర్‌లోని నిలోఫర్ కేఫ్ సమీపంలో కొందరు యువకులు కార్ రేసింగ్, స్టంట్లు చేస్తూ గందరగోళం సృష్టించారు. మోడిఫైడ్ సైలెన్సర్‌తో ఓ కారు బీభత్సం సృష్టిస్తుండగా, లాఠీలతో ఉన్న ముగ్గురు పోలీసులు దానిని ఆపేందుకు ప్రయత్నించారు. కారు ఆగకపోవడంతో వెంబడించారు. ఈ క్రమంలో రమేష్ అనే కానిస్టేబుల్ కారును ఆపే ప్రయత్నం చేయగా, డ్రైవర్ ఉద్దేశపూర్వకంగానే అతడిని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ చేతికి గాయమైంది. కారు డ్రైవర్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయిన వీడియోలో, ఈ రేసింగ్ చూసేందుకు చాలా మంది యువకులు రోడ్డుపై గుమిగూడినట్లు కనిపించింది. వారాంతాల్లో ఐటీ కారిడార్‌లో యువకులు ప్రమాదకరమైన కార్, బైక్ రేసింగ్‌లకు పాల్పడటం సాధారణమైపోయింది. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా వారు పట్టించుకోవడం లేదు.

**డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 294 మందిపై కేసులు**

ఇదిలా ఉండగా, వారాంతంలో సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో 294 మంది పట్టుబడ్డారు. వీరిలో 255 మంది ద్విచక్రవాహనదారులు, 34 మంది కార్ డ్రైవర్లు, ఐదుగురు ఆటో డ్రైవర్లు ఉన్నారు.



పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. తాగి వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 ప్రకారం 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.

# రాజేంద్రనగర్‌లో జోరుగా బీఆర్ఎస్ లో చేరికలు

## కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి యువత

## కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలు

## యువతే రాజకీయ మార్పుకు ప్రధాన శక్తి: కార్తీక్ రెడ్డి





**గండిపేట్ :. ( సూర్య ప్రతినిధి ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగు తోంది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై కాటేదాన్ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు, యువత భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.?కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో సాయిబాబానగర్ స్టేషన్ బద్వేల్ ప్రాంతానికి చెందిన పలువురు యువ నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి, కార్తీక్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. యువతే రాజకీయ మార్పుకు ప్రధాన శక్తి అని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం యువత ఇంత పెద్ద సంఖ్యలో ముందుకు రావడం శు భపరిణామం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. యువతే రాజకీయ మార్పుకు ప్రధాన శక్తి అని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం యువత ఇంత పెద్ద సంఖ్యలో ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. గులాబీ గూటికి చేరిన వారిలో శ్రీకాంత్, శ్రీను, మోహన్, రాజు, బాల్‌రాజ్, ప్రసాద్, నవీన్ కుమార్, హరీష్, శ్రీకాంత్ యాదవ్, రాకేష్ యాదవ్, నాని ముదిరాజ్, లక్ష్మి, మాధురి, ప్రియాంక, రత్నమ్మ తదితరులు ఉన్నారు.?ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, భాస్కర్, వెంకటరమణ, అశోక్ కుమార్, రిషి, సంతోష్, ప్రవీణ్, రామకృష్ణ, ఆనంద్, అనిల్, చిన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 'ఎంపిక ధోరణి'పై ప్రజా ఆగ్రహం

## చెరువులు, ఆలయ భూముల ఆక్రమణలపై వివక్ష ఎందుకు?

## 25 చెరువులు గురవుతుంటే కేవలం 3--4 పైనే ఫిర్యాదులా?

## శంషాబాద్ రూ. 1,000 కోట్ల భూ కుంభకోణంపై ఎందుకు నోరు మెదపడం లేదు?

## మైలార్దేవ్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ సూరెడ్డి వినయ్ రెడ్డి తీవ్ర ధ్వజం





**గండిపేట్. : ( సూర్య ప్రతినిధి ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, ఆలయ భూముల ఆక్రమణల విషయంలో స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అవలంబిస్తున్న 'ఎంపిక ధోరణి' పై స్థానిక ప్రజలు మరియు రాజకీయ శ్రేణులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నాయి. నిన్న ఎమ్మెల్యే హైడ్రా ( కమిషనర్ రంగనాథ్ ని కలిసి కేవలం 3 నుండి 4 చెరువుల ఆక్రమణలపైనే ఫిర్యాదు చేయడం వెనుక ఉన్న మర్మమేమిటని మైలార్దేవ్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ సూరెడ్డి వినయ్ రెడ్డి నిలదీశారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 25 చెరువులు ఆక్రమణలు, విధ్వంసానికి గురవుతున్న వాస్తవాన్ని ఎమ్మెల్యే పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు.నియోజకవర్గంలో పలు కీలక ప్రాంతాలు భూ ఆక్రమణదారుల చేతుల్లో చిక్కుకున్నాయని వినయ్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె చెరువు సమీపంలో కొంతమంది ప్రభావశీలురు, ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున భూములను ఆక్రమించినా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఫెరాగి నాలా తీవ్ర ఆక్రమణలకు గురైంది. అలాగే శంషాబాద్ సర్వే నంబర్ 725లో సుమారు 100 ఎకరాల భూమిని కొంతమంది బిల్డర్లు గురకాయ స్వాహా చేసినా ఇప్పటివరకు ఒక్క గంభీరమైన ఫిర్యాదు కూడా నమోదు కాలేదు. సాతంరాయిలోని పవిత్ర సీతారామ ఆలయ భూములు కొంతమంది వ్యాపారవేత్తల పాలవుతున్నా అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటి? గగన్‌పహాడ్ ప్రాంతంలోని మామిడికుంట చెరువు స్థానిక కంపెనీ యజమానుల ఆక్రమణలకు గురవుతున్నా సరైన చర్యలు లేవు. ఎమ్మెల్యే గారు శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానని ప్రమాణం చేశారు. మరి ఈ రోజు కొన్ని ఆక్రమణలపై మాత్రమే ఫిర్యాదులు చేస్తూ, మిగిలిన తీవ్రమైన ఆక్రమణలను పట్టించుకోకపోవడం ఆ ప్రమాణాన్ని ఉల్లంఘించడమే అవుతుంది అని సూరెడ్డి వినయ్ రెడ్డి పేర్కొన్నారు. ?హైడ్రా పరిధిలో వివక్ష ఎందుకు? ?శంషాబాద్‌లోని సర్వే నంబర్ 626/1 లో కొన్ని ఆక్రమణలను కూల్చివేసిన హైడ్రా అధికారులు, అదే చిత్రంలో కనిపిస్తున్న ఒక నిర్దిష్ట ఇంటిని ఎందుకు కూల్చకుండా వదిలేశారని వినయ్ రెడ్డి ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ అధికారులు సర్వే చేసినా చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమని ఆయన అడిగారు. ?అలాగే, ఇటీవల వెలుగులోకి వచ్చిన రూ. 1,000 కోట్ల భూ కుంభకోణంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు ఇంతవరకు నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని, ఈ కుంభకోణం ఎవరి కనుసన్నల్లో జరిగింది? ఎవరెవరి ప్రమేయం ఉంది? ఎవరికి ఎంత వాటా ముట్టింది? అనే విషయాలను ప్రజల పక్షాన తేల్చాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేను ప్రశ్నించిన వారిపై మానసిక, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా నియోజ కవర్గంలోని అన్ని చెరువులపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ఆక్రమణల అధికారిక జాబితాను విడుదల చేయాలి. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా, రాజకీయ సంబంధాలు చూడకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చెరువుల పునరుద్ధరణ మరియు శుభ్రత కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలి. ఆలయ భూములు, చెరువుల రికార్డులను పారదర్శకంగా డిజిటల్ రూపంలో భద్రపరచాలి. ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.రాజేంద్రనగర్ ప్రజానీకం, పారదర్శకత మరియు న్యాయం కోసం క్రింది డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ఆయన కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ సంపదను, ప్రకృతిని కాపాడేందుకు రాజకీయ పక్షపాతం లేకుండా అందరిపై సమానంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అక్రమంగా ఓట్లు తొలగిస్తే అడ్డుకుంటాం: పిసిసి చీఫ్

హైదరాబాద్: ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) పేరిట అక్రమంగా ఓట్లను తొలగించాలని చూస్తే అడ్డుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు చేర్చి.. 93 లక్షలు తొలగించారన్నారు. ఇటీవల ఆ రాష్ట్రంలో టీఎంసీ 30 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిందని చెప్పారు. తెలంగాణలో ధాన్యం దిగుబడి పెరగడంతో.. కొనుగోళ్లలో కొంత జాప్యమైందని పేర్కొన్నారు. తన పనితీరును ఏఐసీసీ లేదా ముఖ్యమంత్రి బేరీజు వేస్తారని తెలిపారు. పీసీసీ మార్పులో ఏఐసీసీదే తుది నిర్ణయమన్నారు. ఏఐసీసీ దృష్టిలో బెస్ట్ పీసీసీ తెలంగాణేనని కేసీ వేణుగోపాల్ చెప్పారని గుర్తుచేశారు.

## ఉమ్మడి పాలమూరులో గాలివాన బీభత్సం

### పిడుగుపాటుకు ఒక వ్యక్తి, రెండు పశువుల మృతి

మహబూబ్ నగర్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గాలి,వాన బీభత్సం సృష్టించింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేల కొరగగా ,అచ్చంపేటలో పిడుగుపాటుకు రెండు పశువులు మృతి చెందాయి. నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు గొర్రెల కాపరి మల్లయ్య మృతి చెందారు. అచ్చంపేటలో కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిచిపోయింది. బిజినేపల్లి, తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పాలమూరులో కలెక్టరేట్ వద్ద బస్ స్టాప్ షెడ్ గాలివానకు రోడ్డు మీద పడింది.



# పదవ తరగతి మిత్రుడి అకాల మరణం

## అండగా నిలిచిన శివన్నగూడ 2000-2001 బ్యాచ్.

మర్రిగూడ, (ప్రభాత సూర్య ): శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 ఎస్ఎస్సీ బ్యాచ్, కుదాభక్షిపల్లి పూర్వ విద్యార్థి నాంపల్లి రాజు అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబానికి పాత స్నేహితులు అండగా నిలిచారు. రాజు హఠాన్మరణంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన, సహచర మిత్రులంతా ఐక్యమత్యంతో ఒకతాటిపైకి వచ్చి, తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు. ఎన్నో ఏళ్లు గడిచినా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, కష్టసమయంలో ఉన్న మరణించిన మిత్రుడి కుటుంబానికి 61,501 ఆర్థిక సహాయాన్ని అందించారు. పూర్వ విద్యార్థులంతా రాజు కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నగదును అందజేశారు. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటమేనని నిరూపిస్తూ.. ఈ ఆపత్కాలంలో తమవంతు సహాయం ఆ కుటుంబానికి కొంత ఉపశమనాన్ని, ధైర్యాన్ని ఇస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రాజు కుటుంబానికి ఆర్థికంగా, మద్దతుగా నిలిచిన 2000-2001 పదవ తరగతి మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'

హైదరాబాద్: ఈ నెల 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా' పేరిట పోరుబాట నిర్వహించేందుకు భాజపా సిద్ధమవుతోంది. తొలిరోజు తాండూరులో.. రెండో రోజు గజ్వేల్, భువనగిరి, వరంగల్‌లో.. మూడో రోజు భూపాలపల్లి, కాటారం, మంథని, పెద్దపల్లిలో పోరుబాట నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలపనున్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగనుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ ఇందులో పాల్గొననున్నారు.

## తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

### యాప్ రూపొందించినట్లు సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్: దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్ట్స్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పిడిఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని తెలిపారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఎఐను వినియోగిస్తున్నట్లు వివరించారు. తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్టు చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో మంత్రి ఫరూక్

నంద్యాల: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో పురపాలక శాఖ ఆధ్వర్యంలో శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా చీపురు పట్టుకొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని, రాష్ట్రాన్ని శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. నంద్యాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత, స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కూరగాయల మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ బండి శేషన్న, ఎంఈ గురప్ప యాదవ్, డీఈ నాగభూషణ్ రెడ్డి, అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ శర్మ, శివ ప్రసాద్ రెడ్డి, శబరిష్, విక్రం, భాస్కర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెగిపడ్డ చెట్లు, విద్యుత్ స్తంభాలు

విశాఖపట్టణం: తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వర్షం అల్లకల్లోలం సృష్టించాయి. రమణయ్యపేట, ముకుంద రాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చిన దొడ్డిగల్లు, కాగిత జాతీయ రహదారి తదితర గ్రామాల్లో పదుల సంఖ్యలో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. కొన్నిచోట్ల ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరి చెట్టు కూలి.. తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో పలు చోట్ల సరఫరా నిలిచిపోయింది.




## విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్!

టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేందుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఖఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

## సెక్రటరీగా పోటీ చేసినా ఓడిపోతా.. పొలిటికల్ ఎంట్రీపై సల్మాన్ ఖాన్ కామెంట్స్!



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తాను రాజకీయాల్లోకి ఎందుకు రావడం లేదనే విషయంపై తాజాగా స్పందించాడు. ఇటీవల 'ది కపిల్ శర్మ షో'లో పాల్గొన్న సల్మాన్‌ను హోస్ట్ కపిల్ శర్మ ఒక ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. సార్, దేశంలోని చాలా రాజకీయ పార్టీలు పెద్ద పెద్ద స్టార్లను తమ పార్టీల్లోకి ఆహ్వానించి, వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయిస్తుంటాయి. దేశంలో మీకంటే ఎక్కువ పాపులారిటీ ఉన్నవారు ఎవరున్నారు? మరి మీకెప్పుడూ ఎన్నికల్లో నిలబడాలనిపించలేదా? అని ప్రశ్నించారు. దీనికి సల్మాన్ ఖాన్ తనదైన శైలిలో మాట్లాడుతూ.. నాకు ఎన్నికల్లో పోటీ చేయాలని చాలాసార్లు అనిపిస్తుంది. కానీ ఆ తర్వాత నేనుండే బిల్డింగ్ వైపు చూస్తాను. మా బిల్డింగ్‌లో మొత్తం ఎనిమిది ఫ్లాట్లు ఉంటే.. అందులో మూడు ఫ్లాట్లు మావే. దేశ ప్రధాని, మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సంగతి పక్కన పెడితే.. ఒకవేళ నేను మా బిల్డింగ్ సెక్రటరీ పదవికి పోటీ చేసినా ఘోరంగా ఓడిపోతాను. ఎందుకంటే నా సొంత ఇంట్లోని వాళ్లే నాకు ఆ మూడు ఓట్లు కూడా వేయరు అంటూ సల్మాన్ సరదాగా వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యులే తనను గెలవనివ్వరంటూ ఆయన చేసిన ఈ కామెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో నవ్వించాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ త్వరలోనే 'మాతృభూమి' (గతంలో 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్') అనే పవర్‌ఫుల్ వార్ డ్రామాలో కనిపించనున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో చిత్రంగద సింగ్ కథానాయికగా నటిస్తోంది. 2020 జూన్ 15న గల్వాన్ లోయలో చైనా సైనికులతో భారత జవాన్లు జరిపిన పోరాటం నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది.



## లుక్ కోసం ట్రీట్మెంట్.. అవికా గోర్ ఏమన్నారంటే..?

'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో చిన్న వయసులోనే స్టార్‌డమ్ అందుకున్న నటి అవికా గోర్. ఉయ్యాల జంపాల సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ..తొలి చిత్రంతోనే భారీ హిట్‌ని అందుకుంది. ఆ తర్వాత ఇక్కడ వరుస సినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. గతేడాదిలో పెళ్లి కూడా చేసుకుంది. అయినప్పటికీ తెలుగు ఆడియన్స్ అవికాను ఇంకా 'చిన్నారి పెళ్లికూతురు'గానే చూస్తారు. తాజాగా ఈ బ్యూటీ 'అగ్లీ స్టోరీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అందమైన లుక్ కోసం ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుందనే పుకార్లపై స్పందించింది. లుక్ కోసం తాను ఎలాంటి ట్రీట్మెంట్ తీసుకోలేదని స్పష్టం చేసింది. లుక్ కోసం నేనెప్పుడు ట్రీట్మెంట్ తీసుకోలేదు. నా జీవితంలో ఒకే ఒక్కసారి మెడికల్ ట్రీట్మెంట్ తీసుకున్నా. అది కూడా మొటిమలు పోగోట్టుకోవడానికి. టీనేజ్‌లో నా ముఖంపై చాలా మొటిమలు ఉండేవి. వాటిని తొలగించుకునేందుకు మెడికల్ ట్రీట్మెంట్ తీసుకున్నా. అది కూడా సరిగా వర్కౌట్ అవ్వలేదు(నవ్వుతూ). ఇప్పటికీ నా ముఖంపై మొటిమలు ఉన్నాయి. సర్జరీలు ఏం చేసుకోలేదు కానీ..స్కిన్ పాడవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నా. నేనే కాదు ప్రతి ఒక్క నటీనటులు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు. నేను 7 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చా. చిన్నప్పటి నుంచే మేకప్ వేసుకోవాల్సి వచ్చింది. అందుకే సన్‌స్క్రీన్ ఎక్కువగా వాడేదాన్ని. లుక్ కోసం ట్రీట్మెంట్ కాదు..కనీసం నా హెయిర్ కట్ చేసుకుంటా అని చెప్పిన అమ్మ తిట్టేది. ఇక టాటూ వేసుకుంటా అన్నప్పుడు అయితే పెద్ద గొడవే జరిగింది. అలాంటిది నేను లుక్ కోసం ట్రీట్మెంట్ ఎలా తీసుకుంటా? వయసు పెరిగేకొద్ది మన ముఖంలో మార్పులు వస్తాయి. నేను చిన్నప్పటి నుంచే అందరికి తెలియడంతో పెద్దయ్యాక నా ముఖంలో వచ్చిన మార్పులు చూసి సర్జరీ చేయించుకుందనే పుకార్లను సృష్టించారు. అంతేకాదు నేను బరువు పెరిగి తగ్గడం వల్ల కూడా ఇలాంటి పుకార్లకు కారణం అయింది.



## శృతి హాసన్‌తో రామ్‌చరణ్ అదిరిపోయే డ్యాన్స్..

రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయిక. బుచ్చిబాబు డైరెక్ట్ చేసిన ఈ మూవీ నుంచి వరుస సర్‌ప్రైజ్‌లు వదులుతున్నారు. మొన్న ట్రైలర్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత స్పెషల్ సాంగ్ 'హల్లల్లల్లో హల్లో..' ప్రోమో వదిలారు. తాజాగా ఈ పాట ఫుల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ ఐటం సాంగ్‌లో శృతి హాసన్ స్పెషల్ అట్రాక్షన్‌గా మెరిసింది. ఇక పెద్ది.. అటు శృతి హాసన్‌తో, ఇటు జాన్వీ కపూర్‌తో కలిసి అదిరిపోయే స్టెప్పులేశాడు. ఈ పాటకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా అనంత్ శ్రీరామ్ లిరిక్స్ సమకూర్చాడు. సింగర్ రక్షిత సురేశ్ ఎంతో హుషారుగా ఆలపించింది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించాడు. ఇక పెద్ది విషయానికి వస్తే.. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## బికినీ ఫొటోలపై 'డ్రాగన్' హీరోయిన్ ఆగ్రహం

కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ పేరు చెప్పగానే సంప్రదాయ పాత్రలే గుర్తొస్తాయి. అలాంటిది ఈమె స్విమ్మింగ్ పూల్‌లో బికినీ ధరించి ఫొటోషూట్ చేసిందని చెప్పి ఓ వీడియోతో పాటు కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి. నిజంగానే రుక్మిణి ఇలా చేసిందా అని అంతా అనుకున్నారు. ఇప్పుడు సదరు బికినీ పిక్స్‌పై ?స్వయంగా రుక్మిణినే క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.'ఏఐ సాయంతో సృష్టించిన నా ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ కావడం నేను, నా టీమ్ గుర్తించాం. అవన్నీ ఫేక్. ఏఐతో తయారు చేశారని క్లారిటీ ఇస్తున్నాను. ఇలాంటివి క్రియేట్ చేయడం నిజంగా బాధ్యతారాహిత్యమే. అలానే మా వ్యక్తిగత గోప్యతని ఉల్లంఘించడమే అవుతుంది. దీన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. ఫొటోలని సృష్టించిన వాళ్లతో పాటు, సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు మొదలుపెట్టాం. ఇలాంటి వాటిని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లాంటివి మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని రుక్మిణి చెప్పుకొచ్చింది. రీసెంట్ టైంలో ఇలా జరగడం మరీ ఎక్కువైపోయింది. గతంలో పలువురు ఫొటోగ్రాఫర్లు.. వెనక వైపు నుంచి, అసభ్యకర యాంగిల్స్‌లో ఫొటోలు తీస్తున్నారని రుక్మిణితో పాటు పలువురు కన్నడ హీరోయిన్లు ఆ?గ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడిలా జరిగింది. యాంకర్ అనసూయకి కూడా ఇలానే జరగడంతో కేసు పెట్టింది. రుక్మిణి సినిమాల విషయానికొస్తే.. కన్నడలో చేసిన 'సప్త సాగర ఎల్లో దాచే' రెండు భాగాలతో పాటు 'కాంతార' సీక్వెల్ ఈమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.